TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440



RNI: TELTEL12349

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 20 | 12- 4 - 2024 శుక్రవారం | పేజీలు : 6 | వెల.4/-



# ఓటింగ్ క్రాసింగ్!

## అన్నిపార్టీల వ్యూహం ఇదే

ఏపీ ఎన్నికల ముఖచిత్రం రోజు రోజుకూ రసభరితంగా మారుతోంది. అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభ రెండూ ఒకేసారి జరగడం ఇక్కడ సమస్యగా మారింది. అభ్యర్థులకు ఇదో తలనొప్పిగా పరిణమించింది. అయితే.. అసెంబ్లీ అభ్యర్థులు కొన్నిచోట్ల తమకు ఓటేస్తే చాలు.. లోక్‌సభ ఓటు ఎవరికేసినా పర్వాలేదన్న ప్రచారం చేస్తున్నట్టు తెలుస్తోంది. అదేవిధంగా లోక్‌సభ అభ్యర్థులు కూడా ఒక ఓటు మాకు.. ఇంకోటి ఎటన్నా వేయండి అన్నట్టు ఒట్టు వేయించుకుంటున్నట్టు సమాచారం. ఇక.. ఆత్మీయ సభలు, కుల సంఘాల భేటీల్లో ఇదే తీరు కనిపిస్తోంది. దీంతో ఎవరిని నమ్మాలో, ఎక్కడ ఎన్ని ఓట్లు పడతాయో అనే అంచనాకు లీడర్ల రావడం లేదు. కాగా, ప్రభుత్వ వ్యతిరేకతపైనే కూటమి ఫోకస్ పెట్టినట్టు స్పష్టం అవుతోంది. అదే సానుకూలాంశంగా త్రికూటమి లీడర్లు ఉన్నారు. అధికార వైసీపీ మాత్రం గెలిస్తే కార్పొరేషన్ పదవులిస్తాం అనే ఊరడింపులు చేస్తున్నట్టు ప్రచారంలో జరుగుతోంది. అంతేకాకుండా కడపలో మాత్రం షర్మిల గెలుపు, ఓటములపై అప్పడే బెట్టింగులు స్టార్ట్ అయ్యాయి. ఐపీఎల్ కంటే ఈ బెట్టింగులు జోరుగా జరుగుతున్నట్టు తెలుస్తోంది. వైఎస్ ఫ్యామిలీ ఇక్కడ ఆధిపత్య పోరాటం చేస్తుండడమే దీనికి కారణం.. మొత్తానికి అన్ని పార్టీలు క్రాస్ ఓటింగ్‌పైనే ఫోకస్ పెట్టినట్టు ప్రచారశైలి తీరు తెలియజేస్తోంది.

- ఒకటి మనకు.. మరొకటి మీ ఇష్టం
- ఆత్మీయ సభల్లోనూ పెద్ద ఎత్తున తీర్మానాలు
- కుల సంఘాల్లో ఒట్లు, గట్టిగా నిర్ణయాలు
- ఆందోళనలో అభ్యర్థులు
- ఎవరిని నమ్మాలో తెలియని అయోమయం
- ప్రభుత్వ వ్యతిరేకతలే కూటమికి సానుకూలాంశం
- ఊరూరా తిరుగుతుంటే అన్నీ సమస్యలే
- గెలిస్తే కార్పొరేషన్ పదవులిస్తామంటూ హామీలు
- కాంగ్రెస్ పార్టీలో కోవర్టుల భయం
- లీడర్ల ఆశలన్నీ ఓట్ల చీలికపైనే
- కడపలో వైఎస్ కుటుంబం ఆధిపత్య పోరాటం
- షర్మిల గట్టెక్కేనా అన్నదానిపై బెట్టింగులు

విజయవాడ

ఏపీలో రెండు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలన్నీ తమ అభ్యర్థులను ఎంపిక చేసి బరిలోకి పంపించాయి. ఇక అభ్యర్థుల అసలు ఆట ప్రారంభమైంది. సిట్టింగ్‌లు, నాన్ సిట్టింగ్‌లు, లోకల్స్, నాన్ లోకల్స్.. సీనియర్స్.. జూనియర్స్... వీరితోపాటు వారసత్వ బిడ్డలు.. ఇలా వివిధ ముద్దు పేర్లతో అభ్యర్థులు ఓటర్ల గడప గడపను తట్టారు. నమస్కారాలు.. దండాలతో ప్రణమిల్లుతున్నారు. ఇక పనిలో పనిగా ఆత్మీయ సమావేశాలతో అలకపాన్పు మారాజులను బుజ్జగిస్తున్నారు. ఇక్కడే అసలు సిసలు రాజకీయ పాచికలు తెరమీదకు వస్తున్నాయి. అదే క్రాస్ ఓటింగ్ ప్రణాళిక. ఇందులో అందులేదనే సందేహంతో పని లేదు. పోటీ చేసే ఎంపీ మనోడు.. ఎమ్మెల్యే పరాయి కులపోడు. గమనించి.. ఒక ఓటు మనకే.. ఇంకో ఓటు మీ ఇష్టం అంటూ.. క్రాస్ పోలింగ్ కథనూ ముందస్తుగా ఏపీలో నేతలు వినిపించటం విశేషం.

### ఊరూర తిరుగుతుంటే... అన్నీ సమస్యలే

అధికార పార్టీ గెలుపే ధ్యేయంతో... ఇప్పటికే సిద్ధం, మేమంతా సిద్ధం సభలతో జన సునామీ సృష్టిస్తోంది. పార్టీ కార్యకర్తలను, నాయకులను సిద్ధం చేసిన వైసీపీ అధినేత .. ప్రస్తుతం ప్రజలతో మమేకం అవుతున్నారు. తన పాలనలో లోటు పాట్లనూ అడిగి తెలుసుకుంటున్నారు. అభ్యర్థులు కూడా ఇప్పటికే తమ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనల్లో మునిగి తేలుతున్నారు. ఇక కుటుంబ సభ్యులు కూడా ఏ ఓటరునూ వదలటం లేదు. 13వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానున్న తరుణంలో.. ఇప్పటికే ప్రత్యర్థి బలాన్ని , బలగాన్నీ బేరీజు వేసుకుని ... ప్రత్యర్థి శిబిరంలోని అసంతృప్తి బలగానికి వల వేస్తున్నారు.

### గెలిస్తే కార్పొరేషన్ పదవులు..

తాము గెలిస్తే తగిన ప్రాతినిధ్యం ఇస్తామని, స్థానిక సంస్థల్లో పదవులు, కార్పరేషన్లలో పదవుల్ని ఊరిస్తుంటే.. గ్రామ స్థాయి నాయకులకు అన్ని సమకూర్చుతున్నారు. ఓటర్ల నాడి ప్రకారం... కులం, మద్యం, నోటు అన్నీ సిద్ధమని చెబుతున్నారు. అసెంబ్లీ అభ్యర్థి ఇంటింట ప్రచారం పూర్తి చేస్తే... ఇక ద్వితీయ శ్రేణి రంగంలోకి దిగింది. ఇక్కడే కొత్త నేతలు కంగారెత్తుతున్నారు. సీట్లు రాని పరివారం అభ్యర్థి వెంట వెళ్తూనే... చిరునవ్వులతో కోవర్టు ఆపరేషన్ ప్రారంభించారు. సిట్టింగ్ అభ్యర్థులకు గ్రామ స్థాయి సమస్యలు ఇరుకున పెడుతున్నాయి. నవరత్నాలతో ఆదుకున్నాం కదా.. అని చెబుతుంటే.. ఇది సరే తాగటానికి మంచినీళ్లేవి. బియ్యం తినగలమా? కూరగాయలు కొనగలమా? ఊళ్లోకి బస్సు వస్తోందా? మీ వ్యాపారాలు మీవి, మా బతుకులు మావి అని గ్రామీణ జనం నిలదీస్తున్నారు.

### ప్రభుత్వంపై వ్యతిరేకతే సానుకూలాంశం

టీడీపీ, జనసేన, బీజేపీ బలం లెక్కలతో... ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకుపై ఆశతో.. ఇక అధికారం తమదేనని కూటమి ముందస్తుగానే విజయోత్సవంతో ఊరేగుతోంది. కానీ ఇక్కడే పైకి కానరాని తిరకాసే.. అడ్డంకిగా మారుతోంది. వైసీపీ సిట్టింగులకు ఏమాత్రం ఆలోచించకుండా టీడీపీ సీట్లు ఇచ్చేసింది. ఇక అసెంబ్లీలో అడుగు పెడితే చాలు అనే నినాదంతో జనసేన త్యాగశీలి అవతారం ఎత్తింది. ఓటు బ్యాంకులో కనీస జాడ కూడా లేదని బీజేపీ సీట్ల కోసం వెంపర్లాడింది. ఎట్టకేలకూ అధికారం రావాలంటే ఈ కూటమి తప్పదని టీడీపీ అధినేత చంద్రబాబు , జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ ... ఒకటి కాదు ఐదారు మెట్లు కిందకు దిగారు. బీజేపీకి దక్కిన ఆరు ఎంపీ సీట్లల్లో వైసీపీకే ఎక్కువ విజయావకాశాలు కనిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన ఓటు బ్యాంకు స్థిరంగా ఉంటేనే బీజేపీకి ఎంపీ సీట్లు దక్కుతాయి. కానీ ఇక్కడే బీజేపీ అభ్యర్థుల ఎంపీపైనే అసలు సిసలు తగువులాట పీట ముడి వీడటం లేదు. విశాఖపట్నం, నరసాపురం ఎంపీ స్థానాలపై బీజేపీ పట్టువీడటం లేదు. దీనికి తోడు ఈ రెండు సీట్లు తమకు ఇస్తే గెలుస్తామని టీడీపీ చెబుతోంది. పార్టీ మారిన నాయకులకు ఇట్టే సీటు ఇచ్చిన తెలుగుదేశం పార్టీకి.. రఘురామ కృష్ణం రాజే పెద్ద సమస్యగా మారారు. ఆయనకు అసెంబ్లీ సీటు ఇస్తే ఉండిలో టీడీపీ గల్లంతే. నరసాపురం అడిగితే బీజేపీకి కోపం. ఏం చేయాలో తెలియని స్థితిలో చంద్రబాబునాయుడు కొట్టి మిట్టాడుతున్నారు. ఇక ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకతను పెంచటమే ధ్యేయంగా పావులు కదుపుతుంటే.. అటు ఎంపీ అభ్యర్థుల బలగాలు మాత్రం ... క్రాస్ ఓటింగ్ పైనే అత్యంత శ్రద్ధ పెడుతున్న మాట వాస్తవం.

### కాంగ్రెస్‌లోనూ గోలే..

ఏపీలోనూ ఆపరేషన్ కర్నాటక, ఆపరేషన్ తెలంగాణ వ్యూహంతో తమ ఉనికిని చాటుకోవాలని కాంగ్రెస్ తెగ ఉబలాట పడుతోంది. కానీ ఇక్కడ ఒకే ఒక కడప స్థానంపైనే జనం దృష్టి పడింది. కాంగ్రెస్ కూడా ఓట్లు చీల్చుతుందా? లేదా? అనేది ఇంకా రాజకీయ పరిశీలకులను వేధిస్తున్న ప్రశ్నే. అసెంబ్లీ టిక్కెట్లు రాని అభ్యర్థులు అప్పుడే కోవర్ట్ ఆపరేషన్ ప్రారంభించటం, వాళ్లందరినీ ఆరేళ్లు పార్టీ నుంచి బహిష్కరించటం ఇత్యాధి ఘటనలకు తెర లేచింది. కోస్తాలో, ఉత్తరాంధ్రలోఇప్పుడిప్పుడే వైసీపీ నేతలు కాంగ్రెస్ శిబిరానికి చేరుతున్నారు. వీరందరికీ సీటు లభించినా.. గెలిచే అవకాశాలపైనే అనుమానాలు తప్పటం లేదు. ఏతావాత కడపలో వైఎస్ తనయ షర్మిల రాజకీయ భవిష్యత్తుపైనా అనేక ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గెలుపు, ఓటములపై బెట్టింగులు మొదలయ్యాయి. ఇక్కడ కూడా క్రాస్ ఓటింగ్ జాడ్యం తెరమీదకు వచ్చింది. ఎంపీ ఓటు షర్మిలకు, అసెంబ్లీ ఓటు స్థానిక అభ్యర్థికే వేయాలనే ప్రచారం కూడా అప్పుడే మొదలైంది. ఇక్కడ వైఎస్ కుటుంబం మధ్య ఆధిపత్య పోరాటంతో క్రాస్ ఓటింగ్ ఫలితం తప్పదని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఏది ఏమైనా... ఎంపీ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగటంతో.. క్రాస్ ఓటింగ్ జరిగి తీరుతుందని పొలిటికల్ అనలిస్టుల అంటున్నారు.

# సీఎంగా రేవంత్ పదేళ్లు ఉంటారు

## ఏకనాథ్ షిండేలు లేరు

- బీఆర్ఎస్ ఒక్క సీటు గెలవదు.. అలా గెలిచిస్తే దేనికైనా రెడీ
- మంత్రి కోమటిరెడ్డి సవాల్
- హరీశ్, మహేశ్వర రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి
- రంజాన్ వేడుకల్లో జానారెడ్డితో కలిసి పాల్గొన్న మంత్రి



బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ది పొందాలని చూస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలు నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి 10 ఏళ్లు సీఎంగా ఉంటారని.. కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటుందని పేర్కొన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద సీనియర్ నేత జానారెడ్డితో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు, పార్టీలో గ్రూపులు లేవన్నారు. అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామన్నారు.

### అది బీజేపీ సృష్టి ..

ఏకనాథ్ షిండేను సృష్టించిందే బీజేపీ పార్టీ అని మంత్రి కోమటిరెడ్డి విమర్శలు గుప్పించారు. హరీశ్‌రావు, మహేశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందని హెచ్చరించారు. పనికిరాని చిట్ చాట్‌లు బంద్ చేయాలన్నారు. బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలుచుకుంటే తాను దేనికైనా సిద్ధమని మంత్రి కోమటిరెడ్డి సవాల్ విసిరారు. తమ పార్టీ అంతర్గత విషయాలు మహేశ్వర్ రెడ్డి మాట్లాడొద్దన్నారు. బండి సంజయ్‌ను ఎందుకు మార్చారో మహేశ్వర్ రెడ్డికి తెలుసా అంటూ ప్రశ్నించారు.

# ఢిల్లీకి రేవంత్

- సాయంత్రం ఏఐసీసీ పెద్దలతో భేటీ
- పెండింగ్‌లో ఉన్న మూడు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక
- ఆ తర్వాత ప్రచారాన్ని ముమ్మరం చేయనున్న కాంగ్రెస్

తెలంగాణ కాంగ్రెస్ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి పయనమయ్యారు. గురువారం సాయంత్రం ఏఐసీసీ పెద్దలతో భేటీ కానున్నారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ స్థానాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ స్థానాల్లో అభ్యర్థుల ఎంపికకు సంబంధించి పార్టీ పెద్దలతో సమావేశం అవుతారు. ఈ భేటీలో అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. ఢిల్లీ పర్యటనను ముగించుకుని వచ్చిన తర్వాత రేవంత్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు. మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో 10కి పైగా స్థానాల్లో విజయం సాధించి సత్తా చాటాలని కాంగ్రెస్ పట్టుదలతో ఉంది. శాసనసభ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేకపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, లోక్ సభ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో సత్తా చాటాలని రేవంత్ కృతనిశ్చయంతో ఉన్నారు.

# మరో నాలుగు రోజులే!

- కొత్తగా ఓటు నమోదుకు ఈసీ అవకాశం
- ఏప్రిల్ 15 వరకు ఓటు నమోదుకు చాన్స్




ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం అని అంటారు. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి మరో నాలుగు రోజుల గడువు మాత్రమే ఉంది. సోమవారంలోగా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం ఉంటుంది. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేందుకుగాను ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఎన్నికల అధికారులు పట్టుదలతో ఉన్నారు. ఇందుకోసం ఇప్పటికే ఓటు హక్కుపై అవగాహనా సదస్సులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు మరింత సమయం ఇచ్చారు. లోక్ సభ ఎన్నికల తుది జాబితాను మొదట ఫిబ్రవరి 8న ప్రకటించారు. కాని ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు మరింత సమయం ఇచ్చారు అధికారులు. ఫిబ్రవరి 8 నుంచి ఈ నెల 15 వరకు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లతో తుది జాబితాను ఈ నెల 25న ప్రకటించనున్నారు.

### నిరంతర ప్రక్రియ..

రాష్ట్రంలో ఏప్రిల్ 15 వరకు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఈలోగా జాబితాలో ఓటు ఉందో ? లేదో ? పరిశీలించుకుని.. లేని పక్షంలో నమోదు చేసుకోవాలని సూచించింది. ఇతర ప్రాంతాల నుంచి తెలంగాణకు వచ్చిన వారు లేదా ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకోని వారు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం తెలిపింది. ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ ఏటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు నెల ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఎన్నికల సంఘం ప్రకటించి ఎప్పటికప్పుడు జాబితాలు వెలువరిస్తోంది.

### మార్పులు చేర్పులు చేసుకోవచ్చు..

2006 మార్చి 31లోగా పుట్టిన వారు తమ పేరును ఓటర్ జాబితాలో నమోదు చేసుకునేందుకు ఫాం 6లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఫాంతోపాటు వయస్సు ధృవీకరణ పత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జతచేసి బూత్ లెవల్ ఆఫీసర్ కు అందించాల్సి ఉంటుంది. ఓటరు జాబితాలో పేరు గల్లంతైన వారు ఈ ఫాం 6 ద్వారా మరోసారి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. తాజాగా జాబితాను ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించింది. అందులో పేరు లేనివారు కొత్తగా నమోదు చేసుకోవాలనుకునే వారు ఫారం 8 దరఖాస్తును ఆన్‌లైన్‌లో లేదా నియోజకవర్గ ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారి లేదా పోలింగ్ కేంద్రం అధికారికి ప్రత్యక్షంగానైనా అందజేయవచ్చు. మార్పుచేర్పులకూ అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఓటు నమోదు చేసుకునేందుకు.. https://nvsp.in, https://ceotelangana.nic.in , https://voters.eci.gov.in/ వెబ్‌సైట్‌ను సంప్రదించాలి సూచించింది.




## బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతి రావ్ పూలే 198 వ జయంతి ఉత్సవాలు, ఘనంగా నివాళులు

మన సాక్షి గొంతుక /ఏప్రిల్ 11 ప్రతినిధి సిరిందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణం లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతి రావ్ పూలే 198 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా సత్కరించి, నివాళులు అర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ జ్యోతి రావ్ పూలే సామాజిక తత్వవేత్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు, అస్పృశ్యత నివారణకు నిరంతరం శ్రమించిన మహాత్ముడు. నేటి సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని బహుజనులు అందరూ ఐక్యమై రాజ్యాధికారం కోసం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా. చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బిసి సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చొల్లేటి బాస్కారాచారి, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమాచారి, బి సి టి ఏ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శిరందాసు రామదాసు, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రాజ్ మల్ల నాగయ్య ముదిరాజ్, టి హెచ్ ఎం డి ఎస రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు, బిసి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పున్న శ్రీను, స్వర్ణ కారుల సంఘం అధ్యక్షుల సరిగిద్దె విటాలాచారీ, ఆర్య వైశ్య సంఘం నాయకులు ఆలంపల్లి శ్రీనివాస్,పున్న వెంకటేష్, శ్రీనివాస్ చారి, వనం బుచ్చయ్య, అంకూరీ అశోక్, పెరికేటి శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు..



చర్ల, ఏప్రిల్ 11, మన సాక్షి గొంతుక:

రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ మాసం అత్యంత నియమ నిష్టలు పాటించిన ముస్లిం సోదరులు గురువారం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

అందించిన సామాజికవేత్త నల్లనాగుల వెంకట చారి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

గత కొన్ని సంవత్సరాలుగా పలు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నసామాజికవేత్త నల్లనాగుల వెంకట చారి ఈరోజు మరో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,కట్కూరు గ్రామానికి చెందిన గుజ్జుల కనకయ్య ఆకస్మిక మరణం చెందడం జరిగింది. వారి కుటుంబానికి సామాజికవేత్త నల్లనాగుల వెంకట చారి సహకారంతో కట్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడగకుండానే సహాయం అందించిన నల్లనాగుల వెంకట చారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహులు, కార్యకర్తలు బొజ్జ వెంకటేష్ ,గొడుగు కమలాకర్, బోయ సతీష్, బోయ వెంకటేష్, బోయ ప్రవీణ్ ,బోయ బాల నరసయ్య మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## మెదక్ పార్లమెంట్ బిజెపి బూత్ కార్యకర్తల సమావేశానికి తరలిన బీజేపీ శ్రేణులు



గజ్వేల్,మర్కుక్,ఏప్రిల్ 11,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రం నుండి బీజేపీ ఆధ్వర్యంలో మెదక్ బయలుదేరిన బీజేపీ శ్రేణులు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి,సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య మాట్లాడుతూ మెదక్ పట్టణ కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్కులో మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించే బీజేపీ బూత్ స్థాయి నాయకుల కార్యకర్తల సమావేశం లో పాల్గొనడం కోసం మర్కుక్ మండలం నుండి పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లడం జరుగుతుందని,రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం అని,భారతదేశంలో ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు రమేష్ గుప్తా,ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్,సీనియర్ నాయకులు కృష్ణమూర్తి,మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్, తిరుపతి రెడ్డి,బీసీ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్,బీజేవైఎం అధ్యక్షుడు మధు,కుంట సత్యం,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంటలకునష్టపరిహారం ఇవ్వాలి

• సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామజిల్లాలో ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు,బచ్చన్నపేట సిపిఎం కార్యాలయంలో కార్యదర్శులు మండల కమిటీ సభ్యుల సమావేశం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన జరిపారు,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కనకా రెడ్డి హాజరై మాట్లాడుతూ,జిల్లాలో యాసంగి పంటలు ఇప్పటికే 40 శాతం భూగర్భ జలాలు అడుగంటి పోయి పంటపొలాలు ఎండిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు,ఒక ఎకరానికి 25 వెయ్యిలనుండి 30 వెయ్యిల వరకు పెట్టుబడి పెట్టి పెట్టిన పెట్టుబడిరాక రైతులు అప్పులపాలై ఇబ్బందులు పడుతున్నారని ఎండిన పంటలకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం, మరియు ప్రభుత్వ హామీ మేరకు, 500 రూపాయల బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బచ్చన్నపేట ప్రాంతం దక్కన్ పీఠభూమిలో అతి ఎత్తైన ప్రాంతంగా ఉండి భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల పంట పొలాలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోయాయని ఎండిన పంటలను వ్యవసాయ అధికారులు ఎనమరేషన్ చేయాలన్నారు. ఎండాకాలం సమీపించడంతో నీటి కొరత చాలా తీవ్రంగా ఉందని నీటి కొరత లేకుండా ప్రభుత్వం చూడాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలిస్తే తేమ పేరుతో ధాన్యం వ్యాపారులు మద్దతు ధర ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అన్ని గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం తగిన మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్, బైరగోని బలరాం, తడేం రాములు ,పర్వతం నర్సింహులు, బాలరాజు, అమ్మరాజు, నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాజ్యోతీ రావ్ పూలే 197 వ జయంతి

– పీడిత వర్గాలకు మరియు మహిళలకు చదువును అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే

– పైస రాజశేఖర్ మాదిగఎమ్మార్పీఎస్,జనగామ జిల్లా అద్యక్షులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ వద్ద ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అస్తిత్వ ఉద్యమాల పితమహుడు మహాత్మాజ్యోతి రావ్ పూలే 197 వ జయంతి ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూభారత సమాజంలో కులాల బానిసత్వం పోవాలని వివక్షతకు వ్యతిరేఖంగా మొట్టమొదట ఉద్యమించి న వెలుగురేఖ మహాత్మా జ్యోతి రావ్ పూలే అని,మొదటగా తన జీవిత భాగస్వామి సావిత్రీబాయి పూలే కు అక్షరాలు నేర్పించి స్త్రీలకు,నిమ్న వర్గాలకు పాఠశాలలు స్థాపించి చదువును ప్రసాదించిన మహోన్నతుడు అని పీడిత వర్గాల అస్తిత్వ ఉద్యమాల కు ఆద్యుడి గా నిలిచాడని అణగారిన వర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయుడు, సాంఘీక విప్లవ మూర్తి అని మహాత్మ జ్యోతిరావు పూలే ఒక సామాజిక విప్లవ యుద్ధం,అనేక సంఘర్షణలతో కూడిన నేటి సమాజానికి ఆలోచనపరమైన ఆశయ రూపం అన్యాయాలను, ఆధిపత్యాన్ని ఎదిరించిన అక్షర యుద్ధం అజ్ఞానంతో నిండిన అట్టడుగు వర్గాలకు చైతన్య రూపం.. మానవాళి చేతనే మహాత్మ అని పిలిపించుకున్న మట్టి మనుషుల మహోన్నత పోరాట శిఖరమని పూలే మహాశయా నీవు లేకపోతే చీకట్లో మగ్గెటోళ్లమని , అక్షరం తెల్వక అజ్ఞానంలో ఉండి ఆగమై పోయేటోళ్లమనిఅందుకే మీ శ్రమ, త్యాగం, పోరాటం, బడుగు వర్గాల పట్ల ఉన్న నిబద్ధత అనిర్వచనీయం. ఆ మహనీయుడు వేసిన భాటల్లోనే వారి స్ఫూర్తితోనే యస్సి, యస్ టీ, బీసీ, మైనార్టీ అగ్రవర్ణ పేదలు ఏకమై ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ ఎంపీటీసీలు నల్లగొని బాలకిషన్ గౌడ్, అల్వాల ఎల్లయ్య,సిపిఎం జిల్లా నాయకులు వెంకటేష్ ,బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, నాయకులు గంధమల కిష్టయ్య, రాజశేఖర్, పద్మశాలి నాయకులు భాస్కర్ గౌడ, సంఘం నాయకులు వెంకటేష్ గౌడ్, రజక సంఘం నాయకులు దేవరకొండ మల్లేష్, వడ్ల సంఘం నాయకులు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీపతి ప్రశాంత్ ప్రేమ్ కుమార్, కర్రే నరసయ్య, బాండ్లపల్లి అంజయ్య, బండపల్లి సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతి రావు పూలె జయంతి

– మహాత్మా స్ఫూర్తి తోనే మోదీ పధకాలు

– ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతికుమార్



చర్ల, ఏప్రిల్ 11, మన సాక్షి, గొంతుక:

కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని గురువారం చర్ల మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి పూలే అందించిన సేవలను ఈ సందర్భంగా బీజేపీ నాయకులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బిట్రగుంట క్రాంతి కుమార్ మాట్లాడుతూ వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతికోసం,వితంతు మహిళల పునర్వివాహాల కోసం,శిశు మరణాలను విషయంలో మహాత్మా పూలే చేసిన కృషి మహోన్నతమైనదని అన్నారు.. కుల వృత్తులకు సామాజిక గౌరవం ఆర్థిక గౌరవాన్ని పెంపొందించేందుకు పూలె స్ఫూర్తి తో ప్రధాని నరేంద్ర మోదీ విశ్వ కర్మ యోజన ప్రారంభించారని,ఈ పధకం తో బీసీలు సొంతంగా వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా బలపడుతున్నారని తెలిపారు.. కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు వెనకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళా వర్గాలఅభివృద్ధి కోసం ఉపయోగ పడుతున్నాయని అన్నారు. బాల్య వివాహాలను కట్టడి చేసేందుకు బాలికల వివాహ వయసు ను కేంద్ర ప్రభుత్వం పెంచిన విషయాలను ఈ సందర్బంగా తెలియజేసారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో బీసీల రిజర్వేషన్లు పెంచడం, చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్లు, మైనారిటీ ముస్లీమ్ మహిళలకు త్రిబుల్ తలాక్ వంటి చారిత్రాత్మక చట్టాలు మహాత్మా జ్యోతి రావు పూలె ని స్ఫూర్తిగా తీసుకుని నరేంద్ర మోదీ తీసుకొచ్చారని అన్నారు...

ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శిలు పుగాకు పూర్ణ చందు, ఆలెం సమ్మయ్య, ఓబీసీ మండల అధ్యక్షులు కొండేటి చంద్ర శేఖర్,మండల కార్యదర్శి చిడెం లీల మోహన్ రావు, ఎడవల్లి శేషగిరి రావు,బందా మధు, చింతూరి విశ్వనాథం, కుప్ప మాధవరావు,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పగడాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు...

# జర్నలిస్ట్ నేటి సమాజానికి దిక్సూచి





**చర్ల, ఏప్రిల్ 11, మన సాక్షి గొంతుక**

పాత్రికేయవృత్తి ఎంతో శక్తివంతమైంది. ప్రజలు తమ బాధలు వారికి చెప్పుకుంటే తీరుతాయని సహాయం చేస్తారనే నమ్మకం బాధితులకు కలిగించాలని ప్రముఖ గాయని టీవీ5 యాంకర్ తీన్మార్ మల్లన్న శిష్యురాలు నందిని అన్నారు. చర్లలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ను గురువారం సందర్శించారు. ప్రస్తుత జర్నలిజం తీరుతెన్నులు నందిని వివరించారు. నందిని గాయనిగా ప్రముఖ న్యూస్ ఛానల్ టీవీ5లో వ్యాఖ్యాతగా తన అనుభవాలను ఆమె వివరిస్తూ ఈ రంగంలో అడుగుపెట్టేందుకు దారితీసిన పరిణామలను నందిని స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులకు చెప్పారు. స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ కు ఒక జర్నలిస్టుగా తన పూర్తి సహకారాన్ని అందిస్తానని నందిని అన్నారు.

ఈ సందర్భంగా స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులు నందినిని ఘనంగా సన్మానించారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని నెలరోజులు ఉపవాస దీక్షలు చేపట్టి ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ రంజాన్ పండుగ జరుపుకుంటారని జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జనగామ పట్టణంలోని సిద్దిపేట్ రోడ్ లో గల ఈద్గాలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి అక్కడికి విచ్చేసి ముస్లిం సోదరులను కలిసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.పండుగలు మన ఐక్యతకు నిదర్శంగా నిలుస్తాయని రంజాన్ ప్రతి ఇంట సుఖ సంతోషాలను కలిగించాలని ఆ అల్లాను వేడుకున్నట్లు తెలిపారు. జనగామ నియోజక వర్గ ముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణలో బీజేపీకి డబుల్ డిజిట్ స్థానాలు ఖాయం

**బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



తెలంగాణలో బీజేపీకి డబుల్ డిజిట్ స్థానాలు ఖాయమని,బీజేపీ దూకుడుని ఎవరూ అపలేరని బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అన్నారు.దేశంలో ప్రతి ఇంటా మూడోసారిప్రధానిగా మోదీ ఉండాలని ఆకాంక్షిస్తున్నారని,దేశం విశ్వగురు కావాలనే తపనతోప్రధాని మోదీ పనిచేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పతనం మొదలైందన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ వారు ఇచ్చిన ఆరు హామీల మీద లేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు.తెలంగాణ సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు బీజేపీతోనే సాధ్యమన్నారు.ఈ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించుకోవాలని అన్నారు.మండలం లోని ప్రతి బీజేపీ కార్యకర్త బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## ముల్కనూర్ లో ఘనంగా రంజాన్ వేడుకలు



**మన సాక్షి గొంతుక / భీమదేవరపల్లి**

ముల్కనూర్ పట్టణంలోని మసీదు వద్ద రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఇందులో భాగంగా మసీదు వద్ద పండ్లు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో నవాబ్ పాష. సయ్యద్ బాబా, చాంద్ పాషా, నవాజ్, సాజిద్, సోహెల్, షరీఫ్, పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది

**డీసీసీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి**



వ్యవసాయ మార్కెట్ లో వడ్ల ట్రేడర్ ధర చీట్టిని పరిశీలిస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

---

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు.జనగామ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ను కొమ్మూరి గురువారం ఆకస్మికంగా సందర్శించారు.రైతులకు మద్దతు ధర ప్రకటించడం లేదని రైతుల పట్ల మార్కెట్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేకపోవడంతో బుధవారం మార్కెట్ ను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మార్కెట్ కార్యదర్శి ని సస్పెండ్ చేయాలంటూ ఆదేశాలిచ్చిన నేపథ్యంలో గురువారం జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ పరిధిలో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.బుధవారం జరిగిన సంఘటనలు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో రైతులను,వారి కష్టాలను తెలుసుకోవడానికి కొమ్మూరి ప్రతాపరెడ్డి గ్రైన్ మార్కెట్ చేరుకుని అక్కడ ఉన్న రైతులను వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.ఏ కష్టం వచ్చినా రైతులకు అండగా తానున్నానని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.మార్కెట్ను సందర్శించిన వారిలో కొమ్మూరి వెంట పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జి భవాని రెడ్డి,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్,కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ లక్ష్మారెడ్డి ,వంగాల మల్లారెడ్డి,మేడ శ్రీనివాస్, చెంచారపు బుచ్చిరెడ్డి,కౌన్సిలర్ అరవింద్,మార్కెట్ మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి,చిర్రా హన్మంతరెడ్డి,గొలుసుల దుర్గేష్,తదితరులు ఉన్నారు.

## వాలిబాల్ టోర్నీ విజేత కొత్త మారోడుబాక..

**విజేతలకు ఎం యల్ ఎ బహుమతుల ప్రధానం**

**చర్ల, ఏప్రిల్ 11, మన సాక్షి గొంతుక:**





చర్ల మండలం ఆర్ కొత్తగూడెం గ్రామంలో జరిగిన మెగా వాలీబాల్ టోర్నీ మూడు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు, చర్ల. దుమ్మగూడెం. వెంకటాపురం మండలాల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలో విజేతలుగా నిలిచిన మొదటి విజేత జట్టు కొత్త మారేడుబాక జట్టుకు డాక్టర్ తెల్లం.వెంకట్రావు గారి చేతుల మీదుగా ఇరవై వేల రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. రెండవ విజేతకు చర్ల మండలం, కొయ్యూరు జట్టుకు,గ్రామస్తులు ఇందుల రామారావు సత్యవతి గార్ల జ్ఞాపకార్థం రెండవ బహుమతిగా 12వేల రూపాయలు వారి కుమారులు రమేష్, బుచ్చిబాబు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. మూడో బహుమతిగా అంజి పాక జట్టుకు, ఆరువేల రూపాయలు,మామిడిగూడెం గ్రామస్తులు సూరిబాబుచే ఇవ్వడం జరిగింది. ఈ మెగా వాలీబాల్ టోర్నీలో సహకరించిన గ్రామస్తులు, గ్రామ ప్రజలు, యువజన నాయకులు గ్రామ పెద్దలు తుర్రం రవికుమార్, మహమ్మద్ ఇర్షాద్,కొల్లూరి ప్రవీణ్,మురారి, బిందు ప్రతాప్,వరుస. పవన్, మొగలి రాజేష్,లంక సాగర్, ఆకుల భాను కుమార్,బెల్లం అనిల్ కుమార్,ఇమ్రాన్ భాయ్ అదేవిధంగా సహకరించిన గ్రామ పెద్దలు జోగిరాజు, చిట్టిబాబు రాజు, సీతారామరాజు, రాజబాబు,కెల్లా రాము,చింతకాయల హరిబాబు,కారం నరేష్, సాగర్,యుగంధర్,ఇందుల రమేష్,ఇందల బుచ్చిబాబుకి టోర్నీ నిర్వాహకులు హృదయపూర్వక అభినందన ధన్యవాదాలు తెలియజేశారు.



## మృతురాలి కుటుంబానికి అండగా మాజీ సర్పంచ్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామంలో గత రెండు రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన కుకునూరుపల్లి లచ్చవ్వ కుటుంబాని పరామర్శించి,50కీలొ ల బియ్యం అందజేసిన మాజీ సర్పంచ్ ముసిని సునీత రాజు గౌడ్, అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వారి కుటుంబానికిఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్,గ్రామ శాఖ అద్యక్షులు ముసిని శ్రీశైలం, కేంగర్ల రవి, మూసిని భానుచందర్ , పబ్బాల రాజు, గగిల్లపురం ఎల్లయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు





**మన సాక్షి గొంతుక/మేడ్చల్ మల్కాజ్గిరి/తెలంగాణ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..**

రంజాన్ పండుగ సందర్భంగా, 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని, గాంధీనగర్ ఈద్గా వద్ద,జామ మసీద్ మహమ్మదీయ మసీద్ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక ప్రార్థనలకు , వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం. ప్రతాప్ విచ్చేసి, ఈద్-ఉల్-ఫితర్ కి నమాజ్ (ప్రత్యేక ప్రార్థనలు) నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు ప్రతాప్ అల్లా అందరిని చల్లగా చూడాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జామ మసీద్ మహమ్మదీయ మసీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాజమియా, సలహాదారులు హమీద్,ఉపాధ్యక్షులు అబ్దుల్ జలీల్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మమ్మద్ అన్సార్, కోశాధికారి మహమ్మద్ జహీర్ ఖాన్, కార్యనిర్వక కార్యదర్శి షేక్ బాబుమియా, మహమ్మద్ వాజిద్, అబ్దుల్ ఖాదర్, షాకీర్, సాజిద్, మహమ్మద అబ్బాస్ తదితరులు, ఈ యొక్క సామూహిక ప్రార్థనలో గాంధీనగర్, నందానగర్,బిజిఆర్ నగర్ భగత్ సింగ్ నగర్, మారుతి నగర్, విజయనగర్ కాలనీ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సాయి కృష్ణ కాలనీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**డిప్యూటీ కమిషనర్ కి బి బాలకృష్ణ వినతి పత్రం అందజేయడం జరిగింది**

**మనసాక్షి గొంతుక రామంతపూర్ 11 ఏప్రిల్**



రామంతపూర్ సాయి కృష్ణ కాలనీలో కాలనీ సమస్యల తక్షణమే వరిష్కరించాలని మరి డిప్యూటీ కమిషనర్ గారికి కాలనీ వాసులు వినతి పత్రం ఇచ్చారు ముఖ్యంగా కాలనీ సమస్యలు సీసీ రోడ్డు సమస్య మరి అదేవిధంగా కరెంటు పోల్ సమస్య అదేవిధంగా రోడ్డు మీద యాక్సిడెంట్లు గురవడం జరుగుతుంది చాలా మందికి మరి స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని మరి కమిషనర్ కి మరి వినతి పత్రం చాలాసార్లు ఇవ్వడం జరిగింది అదేవిధంగా తక్షణమే జిహెచ్ఎంసి అధికారులు సాయి కృష్ణ కాలనీకి వచ్చి పరిశీలించవలసిందిగా కోరుతున్నాము సిసి రోడ్డు సమస్య గాని పోల్స్ సమస్య గాని వివిధ రకాల సమస్యలు మరియు సాయి కృష్ణ కాలనీలో ఉన్నాయి కాబట్టి వారి జిహెచ్ఎంసి కమిషనర్కి వినతి పత్రం కాలనీవాసులు ఇవ్వడం జరిగింది.

# బిజెపి ని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



**మన సాక్షి గొంతుక ఏప్రిల్ 11(చెన్నూర్)**

చెన్నూర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా (%ూాఔ%) జిల్లా నాయకులు మద్దేల భవాని మాట్లాడుతూ గత 18వ శతాబ్దంలో శూద్రులు అతిశూద్రులు మా అగ్రవర్ణాలకు సేవ చేయడం కోసమే పుట్టారు అంటూ విద్యకు దూరం చేసిన తీరును చాలా జాగ్రత్తగా గ్రహించిన మహాత్మ జ్యోతిరావు పూలే 1873 లో మానసిక బానిసత్వం విముక్తి జరగాలని గులాంగిరి బుక్ రాశారు.గులాంగిరి బుక్ ప్రతి ఇంట్లో ఉండాలి అన్నారు.గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం కులం పేరుతో మతోన్మాదాని పెంచి పోషిస్తూ మానసిక బానిసలను చేసి పాత రోజులు తేవాలని కుట్ర బుద్ధితో నేడు పార్లమెంటులో 400 సీట్లు గెలవటం కోసం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు.400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చి రామరాజ్యం ఏర్పాటు చేస్తాము అంటున్నారు భారత రాజ్యాంగం మార్చితే ప్రజలకు కనీస స్వేచ్ఛ లేకుండా పోతుంది దళిత బహుజన ప్రజలందరూ మహనీయుల స్పూర్తితో బిజెపి పార్టీకి ఓట్లు వేయకుండా జాగ్రత్త వహించాలి అన్నారు.రాజ్యాంగం రక్షణాకై ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో POW జిల్లా నాయకులు కె శిరీష IFTU చెన్నూర్ డివిజన్ అధ్యక్షులు మాసాని రమేష్ CITU జిల్లా నాయకులు నగేష్ రాష్ట్ర నాయకులు గోపాల్, IFTU జిల్లా సహాయ కార్యదర్శి బి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**మన సాక్షి గొంతుక ఏప్రిల్ 11(చెన్నూర్)**



చెన్నూరు పట్టణం లో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలదండ లు వేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంధకారంలో ఉన్న భారతదేశంలో వెలుగును పంచిన మహనీయుడని ఆ కాలంలోనే మహిళల అభివృద్ధికి విద్య ఎంతో తోడ్పడుతుందని బాల్య వివాహం నిర్మూలించాలని కుల వ్యవస్థ నిర్మూలించాలని పోరాడిన మహనీయుడని అని అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జ్యోతిరావు పూలే సూచించిన మార్గంలో నడుస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యుదయ కోసం పార్టీ పనిచేస్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజమౌళి గౌడ్,చీర్ల సుధాకర్ రెడ్డి,కుర్మా సత్యనారాయణ గౌడ్,పాతాళ నాగరాజు,కడవండి మహేష్,చిన్నూర్ రాజేష్,బొడ్డు రాకేష్,లింగంపల్లి మహేష్,బొమ్మ రమేష్ రెడ్డి,జడల సతీష్,నారాయణ,సుశీల్ కుమార్,చింతల శ్రీనివాస్,చెన్న వెంకటేశ్వర్,కరీం,సలీం,పోగుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ వేడుకలు



పెంబర్తి లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతోఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు.ఇందులో భాగంగాగురువారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లింసోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలుతెలుపుకున్నారు.ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు,హమ్ సాథ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యం.డి యాకూబ్ పాషా మాట్లాడుతూ ప్రేమ,సోదర భావం,శాంతికిచిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు.ప్రతి ఏడాదిహిందూ,ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్నిచాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు.30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లాఅనుగ్రహం పొందుతారని తెలిపారు.ఆ అల్లా చల్లనిదీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగాపండి ప్రజలుప్రజలు సుఖసంతోషాలతో జీవించాలనిఆకాంక్షించారు.ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన,ఆధ్యాత్మికవాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు.

## అధైర్య....పడొద్దు అండగా ఉంటా.....

### రైతులను కలిసి ధైర్యాన్ని ఇచ్చిన జనగామ ఎమ్మెల్యే పల్లా...



మహిళా రైతుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డు లో బుధవారం వడ్ల కొనుగోలు సమయంలో ట్రేడర్స్ రైతుల నుండి క్వింటాల్ కు 1500-1600 రూపాయల ధరతో చిట్టిలు ఇవ్వడంతో రైతులు ఆందోళన నిర్వహించారు.విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డును రెడ్డి సందర్శించారు.ఈ సందర్బంగా వారు రైతులతో మాట్లాడారు.రైతులు ఎవ్వరూ అధైర్య పడొద్దు అండగా నేనున్న అని ధైర్యం ఇచ్చారు.అనంతరం సంభందిత అధికారులతో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ము కో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే అమ్ము కోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన గ్యారెంటీ హామీ వరి ధాన్యం క్వింటాల్ కు 500 మద్దతు ధర చెల్లించాలన్నారు.కాగా అధికారులు జనగామ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు.

**ముగ్గురు వ్యాపారులపై కేసు నమోదు.......**

జనగామ వ్యవసాయ మార్కెట్లో రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు ధాన్యం కొంటున్న ముగ్గురువ్యాపారులపై జనగామ పోలీస్ స్టేషన్లో గురువారం కేసునమోదైంది.బుధవారం వ్యవసాయ మార్కెట్లో జరిగినరైతుల ఆందోళన నేపథ్యంలో అక్కడి పరిస్థితులపై ఆరాతీసిన రెవిన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆదేశాలమేరకు కేసు నమోదు చేసినట్లు జనగామ పోలీసులు తెలిపారు.

## 15వ తేదీవరకు ఓటునమోదుకు దరఖాస్తుకు అవకాశం

రాష్ట్రంలో ఏప్రిల్ 15 వరకు కొత్తగా ఓటు చహక్కు నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఈలోగా జాబితాలో ఓటు ఉందో? లేదో? పరిశీలించుకుని.. లేని పక్షంలో నమోదు చేసుకోవాలని సూచించింది. ఇతర ప్రాంతాల నుంచి తెలంగాణకు వచ్చిన వారు లేదా ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకోని వారు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల సంఘం తెలిపింది. ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని ఏటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు నెల ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్నికల సంఘం ప్రకటించి ఎప్పటికప్పుడు జాబితాలు వెలువరిస్తోంది.

## విస్తృత స్థాయి సమావేశానికి తరలిన బీజేపీ శ్రేణులు...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

భువనగిరి పార్లమెంట్ బిజెపి విస్తృత స్థాయి సమావేశానికి బిజెపి బచ్చన్నపేట మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీదే అన్నారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో ఉచితంగా రేషన్ బియ్యం నేటికీ అందిస్తున్నటువంటి పేదల దేవుడు నరేంద్ర మోడీ అన్నారు. భువనగిరి కోటపై బిజెపి జెండా ఎగర వెయ్యాలని, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ ను అత్యధిక మెడితో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు కందుకూరి నవీన్ గౌడ్, మినలాపురం జలెందర్, మండల నాయకులు పురాణం రాంబాబు, నరేష్, కక్కర్ల చంద్రం గౌడ్, ఉట్కూరు కిషన్ గౌడ్, అంబాల రాములు గౌడ్, పులి రాజు, ఎల్లయ్య, ఎలికట్టే సత్యనారాయణ, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా వర్ధన్,రాజరాజేశ్వరి ఆశ్రమంలో బిర్యానీ అందజేత



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జనగామ జిల్లా లోని దాదాజీ క్లినిక్ డాక్టర్ వలి కుమారులు సయ్యద్ అబ్దుల్ అజీజ్,సయ్యద్ రెహాన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వర్ధన్ అనాధాశ్రమం పిల్లలకు బిర్యాని ఆహారంగా ఇవ్వడం జరిగింది.అలాగే రాజరాజేశ్వరి అనాధాశ్రమంలో కూడా బిర్యాని అందజేశారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా పేద ప్రజలకు ఆహారాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ వ్యవస్థాపక అధ్యక్షుడు జోగు భాస్కర్,నోముల మహేష్, సంగస్టాలిన్,జోగు ఉదయ్,సాయి, నరేంద్ర పవన్,దిలీప్,మను,నలిన్, ప్రశాంత్,అభినంద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి -కనకయ్య గౌడ్

**గజ్వేల్,మర్కుక్,ఏప్రిల్ 11,మనసాక్షి గొంతుక**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో నిర్వహించే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తండా కనకయ్య గౌడ్ అన్నారు గురువారం వారు మాట్లాడుతూ గజ్వేల్ శోభ గార్డెన్ లో శుక్రవారం గజ్వేల్ నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా,మంత్రి కొండ సురేఖ,మంత్రి దామోదర రాజనర్సింహ,మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు,మైనం పల్లి హనుమంతరావు,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొంటారనిఉదయం 10-00 గంటలకు ప్రజ్ఞాపూర్ హరిత హోటల్ నుంచి శోభ గార్డెన్ వరకి ర్యాలీ నిర్వహించి శోభ గార్డెన్ లో సమావేశం ఉంటుందని,గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు,యువజన కాంగ్రెస్,ఎన్ ఎస్ యుఐ, మహిళా కాంగ్రెస్,అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# బీఆర్ఎస్ ముఖ్య నాయకుల కీలక వ్యాఖ్యలు







## ప్రభుత్వ వైఫల్యాలే అస్త్రాలు!

### ప్రచారానికి గులాబీ దళపతి రెడీ

- ఎల్లుండి నుంచి జనంలోకి ఉద్యమ నేత
- కేసీఆర్ వరుస బహిరంగ సభలకు ప్లాన్
- ఇక హోరెత్తనున్న బీఆర్ఎస్ ప్రచారం
- వ్యూహం సిద్ధం చేసుకున్న అభ్యర్థులు
- ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను ఎండగట్టడమే లక్ష్యం
- లోక్‌సభ నియోజకవర్గాల వారీగా కేటీఆర్, హరీశ్ భేటీ
- కేడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేసిన నేతలు

#### నియోజకవర్గాల వారీగా కేటీఆర్, హరీశ్ భేటీ

ఇప్పటికే అభ్యర్థిత్వాలు ఖరారైన నేతలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. మొదట లోక్ సభ నియోజకవర్గాల వారీగా సమావేశాలు పూర్తి చేసి ఆ తదుపరి శాసనసభ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు మెజార్టీ నియోజకవర్గాల్లో సమావేశాలు జరిగాయి. ఆ తర్వాత మండల స్థాయిలోనూ సమావేశాలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు నియోజకవర్గాల వారీ సమావేశాలకు హాజరవుతున్నారు. నేతలు, శ్రేణులకు లోక్ సభ ఎన్నికలపై దిశానిర్ధేశం చేస్తున్నారు.

#### ఎల్లుండే చేవెళ్ల సభ

13వ తేదీన చేవెళ్ల వేదికగా జరగనున్న బహిరంగసభలో కేసీఆర్ పాల్గొంటారు. 15వ తేదీన మెదక్‌లోనూ కేసీఆర్ సభ జరగనుంది. ఆ తర్వాత మిగతా నియోజకవర్గాల్లో గులాబీ దళపతి లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ దఫా ఎక్కువగా బస్సుయాత్రలు, రోడ్ షోల ద్వారా ప్రచారం నిర్వహించేందుకు కేసీఆర్ సిద్ధమయ్యారు. అన్ని నియోజకవర్గాలను చుట్టి వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్ రావు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

హైదరాబాద్,

భారత రాష్ట్ర సమితి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యింది. అధినేత కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఇప్పటికే లోక్ సభ నియోజకవర్గాల వారీగా సమావేశాలు జరుగుతున్నాయి. ఇక.. 13వ తేదీన చేవెళ్ల బహిరంగసభ నుంచి కేసీఆర్ తన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు పదేళ్ల తమ హయాంలో చేసిన పనులను వివరిస్తూ గులాబీ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లనుంది. లోక్ సభ ఎన్నికల వాతావారణం తెలంగాణలో రోజురోజుకూ వేడెక్కుతోంది. ఇప్పటికే పార్టీలు సమావేశాల రూపంలో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నాయి. శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలై రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన ప్రతిపక్ష భారత రాష్ట్రసమితికి లోక్‌సభ ఎన్నికలు అత్యంత సవాల్‌గా మారాయి. అసెంబ్లీ ఓటమి నుంచి తేరుకోకముందే సిట్టింగ్



ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతల వలసలు ఇక్కట్లను తెచ్చిపెట్టాయి. 16 స్థానాలకు అభ్యర్థులు ఖరారు కాగా, వరంగల్ అభ్యర్థిని ఖరారు చేయాల్సి ఉంది. కడియం కావ్య అనుభవం నేపథ్యంలో అభ్యర్థి ఎంపిక విషయంలో బీఆర్ఎస్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అభ్యర్థిని ప్రకటించేందుకు మరికొంత సమయం తీసుకోవచ్చని అంటున్నారు.

#### కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలే ప్రధాన అస్త్రం

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా బీఆర్ఎస్ లోక్ సభ ఎన్నికల ప్రచారం చేపట్టనుంది. ఇదే సమయంలో పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్ధిని వివరించేందుకు సిద్ధమైంది. ఎండిన పంటల పరిశీలన సందర్భంగా సూర్యాపేట, సిరిసిల్లలో ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేసిన కేసీఆర్ లోక్ సభ ఎన్నికల్లో తగిన తీర్పు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దానికి కొనసాగింపుగా రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బీఆర్ఎస్ సిద్ధం చేస్తోంది.

---



## బీఆర్ఎస్ ప్రచార రథాలు షురూ

### సంగారెడ్డిలో ప్రారంభించిన ఎమ్మెల్యే చింత్రా ప్రభాకర్

మెదక్ లోక్‌సభ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకార్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సంగారెడ్డి నియోజకవర్గం నుంచి వెంకట్రామిరెడ్డికి భారీ మెజార్టీ ఇస్తామని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుందన్నారు. పాలన అనుభవం ఉన్న వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాణిక్యం, మామిళ్ల రాజేందర్, బుచ్చిరెడ్డి, నరహరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ బ్లూ టిక్ గాయబ్!

- ప్రొఫైల్ మార్చడంతోనే పోయింది
- మరో రెండు రోజుల్లో వస్తుందన్న టీమ్
- డీపీ మార్చిన సీఎం రేవంత్
- రాహుల్ గాంధీతో నడుస్తున్నపిక్‌తో ప్రొఫైల్



సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ (ఎక్స్)లో సీఎం రేవంత్ రెడ్డి బ్లూ టిక్ మార్క్ మాయమైంది. దీంతో అసలేం జరిగిందంటూ కాంగ్రెస్ కార్యకర్తలు, నెటిజన్లు ట్విట్టర్ వేదికగా ఆరా తీస్తున్నారు.. మరికొందరు రేవంత్ అకౌంట్ హ్యాక్ అయ్యిందా? అనే అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే.. రేవంత్ తన ప్రొఫైల్ పిక్చర్ మార్చడంతో సాంకేతిక సమస్య ఏర్పడి బ్లూటిక్ పోయినట్లు సీఎం సోషల్ మీడియా అకౌంట్స్ చూస్తున్న టీమ్ స్పష్టం చేసింది. మరో రెండు రోజుల్లో బ్లూ టిక్ మార్క్ తిరిగి వస్తుందని వారు స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి గందరగోళం లేకుండా ప్లాట్‌ఫారమ్ పై ట్యాగ్ చేయడం, మెసేజ్ చేయడం కొనసాగించవచ్చన్నారు. ఇక.. రేవంత్ రెడ్డి తన వ్యక్తిగత ఫొటో స్థానంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి టార్చ్ పట్టుకుని నడిచిన ఫొటోను పెట్టారు.




## జనసేనానికి ఈసీ నోటీసులు

- అనకాపల్లిలో సీఎంపై అనుచిత వ్యాఖ్యలు
- విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే ఫిర్యాదు
- వివరణ కోరిన ఎలక్షన్ కమిషన్
- 48 గంటల్లోగా సమాధానం ఇవ్వాలి
- సీఈవో ముఖేష్ కుమార్ మీనా

ఏపీ సీఎంపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో.. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై ఎన్నికల కమిషన్ సీరియస్ అయ్యింది. ఆయనకు నోటీసులు జారీచేసింది. 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. అనకాపల్లి సభలో జగన్‌పై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నుంచి అందిన ఫిర్యాదుపై సీఈవో ముకేష్ కుమార్ మీనా స్పందించారు. ఈ మేరకు వివరణ ఇవ్వాలని నోటీసులు పంపారు. రెండు రోజుల్లోగా ఈ వ్యాఖ్యలపై సంతృప్తికరమైన వివరణ ఇవ్వాలని సూచించారు. దీంతో పవన్ వివరణ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఏపీలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. ఈ సమయంలో రాజకీయ ప్రత్యర్థులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుంది. దీంతో సీఎం జగన్ ను ఉద్దేశించి అనకాపల్లి సభలో పవన్ చేసిన వ్యాఖ్యలపై కోడ్ ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవాలని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సీఈవోకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆధారాలు కూడా సమర్పించారు. దీంతో సీఈవో మీనా పవన్ కు నోటీసులు పంపారు. పవన్ అనకాపల్లి సభలో జగన్ ను స్కాంస్టర్, ల్యాండ్ గ్రాబర్, శాండ్ అండ్ లిక్కర్ ఎంపరర్ అంటూ వ్యాఖ్యానించారు. ఇప్పటికే పవన్‌తో పాటు సీఎం జగన్, చంద్రబాబుకు కూడా అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో వివరణ కోరుతూ సీఈవో నోటీసులు జారీ చేసారు. కానీ ఈ అనుచిత వ్యాఖ్యల పరంపర ఆగడం లేదు. దీంతో పవన్ కు ఇచ్చిన నోటీసులపై ఆయన ఇచ్చే స్పందన ఆధారంగా సీఈవో తదుపరి చర్యలు తీసుకోనున్నారు. పవన్ వివరణ సంతృప్తికరంగా ఉంటే సీఈవో వదిలేసే అవకాశముంది. సంతృప్తి చెందకపోతే మాత్రం తదుపరి చర్యల కోసం సీఈసీకి ఈ వ్యవహారాన్ని నివేదిస్తారు.

---



## నేటి సిద్ధం యాత్ర.. విరామం

జగన్ చేపట్టిన బస్సు యాత్రకు నేడు విరామం ప్రకటించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా యాత్రను నిలిపివేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలకు చెందిన పార్టీ నాయకులతో జగన్ సమావేశం కానున్నారు. గుంటూరు, నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థులు కిలారి రోశయ్య, అనిల్ కుమార్ యాదవ్ సహా ఈ రెండు లోక్‌సభ స్థానాల పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీలో ఉన్నవారు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి మరికొందరు కీలక నాయకులు ఇందులో పాల్గొంటారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీ స్థితిగతులపై ఆరా తీయనున్నారు. ఇప్పటివరకు బస్సు యాత్రకు వచ్చిన జనాదరణ, వారి నుంచి అందిన వినతిపత్రాలు, మేనిఫెస్టోలో పొందుపర్చాల్సిన హామీలపై కసరత్తు చేస్తారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు 14వ రోజు బస్సు యాత్ర యథాతథంగా ప్రారంభమవుతుంది. 21 రోజుల పాటు బస్సు యాత్రను నిర్వహించాలని వైఎస్ జగన్ నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇంకో వారం రోజుల్లో బస్సు యాత్ర ముగిసే అవకాశం ఉంది. ఈ నెల 18న శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురానికి చేరుకుని అక్కడ బస్సు యాత్ర ముగింపు సభలో ప్రసంగించేలా రూట్ మ్యాప్‌ను వైసీపీ నేతలు సిద్ధం చేశారు.






# ఓరచూపుల ఐశ్వర్యం

డస్కీ భామ ఐశ్వర్య రాజేశ్ నయాలుక్‌తో కట్టిపడేస్తోంది. తాజాగా అభిమానులతో పంచుకున్న ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఓవైపు సినిమాలతో అలరిస్తున్న విషయం తెలిసిందే. ఎక్కువగా తమిళ సినిమాల్లో నటిస్తోంది. చివరిగా తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'వరల్డ్ ఫేమస్ లవర్', నాని సినిమా 'టక్ జగదీష్', సాయి ధరమ్ తేజ్ 'రిపబ్లిక్' చిత్రాల్లో మెరిసి ఆకట్టుకుంది. ఇప్పుడు మాత్రం కోలీవుడ్ లోనే వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. తమిళంతోపాటు మలయాళం చిత్రాలతో బిజీగా ఉంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలను రిలీజ్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇటు సినిమాలతో బిజీగా ఉన్నా.. తన అభిమానుల కోసం సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా కనిపిస్తోంది. తన గురించిన అప్డేట్స్ ను అందిస్తూ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ఐశ్వర్య రాజేశ్ కూడా బ్యూటీఫుల్ లుక్స్ లో మెరుస్తూ ఆకట్టుకుంటోంది. అదిరిపోయే అవుట్ ఫిట్లలో ట్రెండీగా మెరుస్తూ తన ఫ్యాన్స్ ను, నెటిజన్లను కట్టిపడేస్తోంది.తాజాగా పాయింట్, మ్యాచింగ్ టాప్ లో మెరిసింది. తన అవుట్ సమ్మర్ స్పెషల్ గా కనిపిస్తోంది. ఏదేమైనా డస్కీ బ్యూటీకి బాగా సెట్ అయ్యింది. అలాగే ఆమె ఫొటోలకు ఇచ్చిన ఫోజులు కూడా అదిరిపోయాయి.



## వైషూ.. హార్ట్ టచ్చింగ్ కామెంట్స్!

'బేబి' సినిమాతో హీరోయిన్ గా ఫేమస్ అయిన వైష్ణవి చైతన్య గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో మంచి క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుంది. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకొచ్చి సక్సెస్ అయిన నటి. తొలి సినిమాతోనే వంద కోట్లు వసూళ్లు సాధించిన చిత్రంలో భాగమైంది. దిల్ రాజు బ్యానర్ లోనే ఛాన్స్ అందుకుంది. ఇంకా అమ్మడి కోసం గీతా ఆర్ట్స్ లాంటి అగ్ర సంస్థల్లోనూ అవకాశాలు అందుకోవడానికి రెడీ గా ఉంది బ్యాకెండ్ లో బన్నీ ప్రోత్సాహం కూడా ఉంది. తాజాగా ఓ సినిమా ఈవెంట్ లో గతాన్ని తలుచుకుని కుర్రాళ్ల హృదయాల్ని పిండేసినంత పనిచేసింది. ఒకప్పుడు నేను .. మా అమ్మ సినిమా నటుల్ని చూడాలి అనే కోరికతో ఆడియో ఫంక్షన్స్ కి కలిసి వచ్చేవాళ్లం. నటీనటులతో ఫోటోలు దిగుదామని వెయిట్ చేసే వాళ్లం. కానీ రెండో సినిమాకే నేను ఆడియో ఫంక్షన్ స్టేజ్ పై ఉన్నాను. నిజంగా ఇది చాలా గొప్ప విషయంలా అనిపిస్తోంది. సినిమా వాళ్లది వేరే లోకం . ఆ లోకం ఉండేది అందరి లాంటి వాళ్లేనా అనిపించేది. అక్కడికి వెళ్లడం నాలాంటి వారి వలన కాదని అనుకుంటూ ఉండేదానిని. ఆ కల నెర వేర్చుకోలేకపోతున్నాననే బాధ లోపల ఎంతో ఉండేది. ఆ బాధ ఎవరికీ చెప్పుకోలేనిది. కానీ ఈ రోజున నేను పెద్ద పెద్ద వాళ్లతో కలిసి ఈ ఫంక్షన్ లో ఉన్నాను. వాళ్ల పక్కన కూర్చోగల్గుతున్నాను. జీవితం ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లిందో నాకే అర్థం కావడం లేదు. ఒక్కోసారి ఇదంతా నిజమేనా? కలనా? అనిపిస్తుంది. జీవితంలో ఊహించనది జరిగితే ఎలా ఉంటుందో అలాంటి ఫీల్ లో ఉన్నాను. నిజంగా ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది. కీరవాణి గారు నాతో ఓ పాట పాడించడం ఎప్పటికీ మరిచిపోలేను అని అంది. వైష్ణవి సినిమాలకంటే ముందుగా యూ ట్యూబ్ షార్ట్ ఫిల్మ్స్ తో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే. అక్కడ మంచి ఫాలోయింగ్ దక్కడంతో ఆ క్రేజ్ సినిమాల వరకూ తీసుకొచ్చింది.



## తెలుగు శోభ

కర్లీ హెయిర్ తో గుండె గిల్లుతుంది శోభిత. ఈ అందమైన తెలుగమ్మాయి కీర్తి విశ్వ విఖ్యాతం అయింది. సైలెంటుగా ప్రతిభతో దూసుకుపోతోంది తెనాలమ్మాయ్. గూఢచారి, మేజర్, ది నైట్ మేనేజర్, మేడ్ ఇన్ హెవెన్.. ఇలా వరుసగా ప్రయోగాత్మక చిత్రాల్లో విషయం ఉన్న పాత్రలతో మెప్పించిన శోభిత తదుపరి హాలీవుడ్ సినిమా 'మంకీ మ్యాన్'లో కనిపించనుంది. ఈ చిత్రంలో స్లమ్ డాగ్ మిలియనీర్ ఫేం దేవ్ పటేల్ కథానాయకుడిగా నటించాడు. మూవీ త్వరలో విడుదలకు రానుంది. ఈ సందర్భంగా తన సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న శోభిత మరోవైపు వరుస ఫోటోషూట్లను సోషల్ మీడియాల్లో షేర్ చేస్తోంది. తాజాగా శోభిత షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ యువతరం గుండెల్లో గిలిగింతలు పెడుతోంది. ఈ ఫోటోషూట్ కి ప్రత్యేకించి థీమ్ ఉంది. ఎంచుకున్న థీమ్ కి తగ్గట్టే శోభిత డార్క్ మోడ్ లో రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. మధ్యాహ్న సూర్యుడు కర్లీ హెయిర్ స్పైసీ లంచ్... అంటూ ట్యాగ్ ని జోడించి ఈ అందమైన ఫోటోషూట్ ని శోభిత షేర్ చేసింది. పింక్ టైట్ టాప్ ధరించిన శోభిత, ప్రయోగాత్మక బాటమ్ లైన్ తో మెరిపిస్తోంది. తన కర్లీ హెయిర్ స్టైల్ అంతే కవ్విస్తోంది.

love me

## తొలిసారి AIతో తెలుగు పాట

దిల్ రాజు ప్రొడక్షన్ లో తెరకెక్కుతున్న రొమాంటిక్ హారర్ మూవీ 'లవ్ మీ'. ఆశిష్ అండ్ వైష్ణవి చైతన్య ఈ సినిమాలో హీరోహీరోయిన్స్ గా నటిస్తున్నారు. కొత్త దర్శకుడు అరుణ్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాకి ఎంఎం కీరవాణి సంగీతాన్ని అందిస్తుండగా, స్టార్ కెమెరామెన్ పిసి శ్రీరామ్ సినిమాటోగ్రాఫర్ గా చేస్తున్నారు. రిలీజ్ కి సిద్ధమవుతున్న ఈ చిత్రం ప్రమోషన్స్ స్టార్ట్ చేసి టీజర్ అండ్ సాంగ్ రిలీజ్ లతో సందడి చేస్తుంది. ఈక్రమంలోనే నిన్న ఈ మూవీ ఆడియో లాంచ్ ని ఏర్పాటు చేసారు. ఆడియో లాంచ్ సంప్రదాయం టాలీవుడ్ లో ఎప్పుడో కనుమరుగైపోయింది. మళ్ళీ ఇప్పుడు ఆ సంప్రదాయాన్ని తీసుకు వస్తూ.. దిల్ రాజు ఈ మూవీ ఆడియో లాంచ్ ని ఏర్పాటు చేసారు. కీరవాణి సంగీత దర్శకత్వంలో సినిమాకి మొత్తం ఏడు పాటల్ని సమకూర్చారట. ఇక ఏ పాటల్లో ఒక పాటని AI టెక్నాలజీ ఉపయోగించి పాడించారట. ఇప్పటివరకు ఆల్రెడీ పాడిన పాటలనే AIతో మళ్ళీ పాడిస్తూ వచ్చారు. కానీ మొదటిసారి ఒక కొత్త సాంగ్ ని AIతో పాడించడం ఇదే మొదటి సారి. చరిత్రలో ఈ విషయం కీరవాణి పేరు మీద నిలబడిపోతుందని దిల్ రాజు చెప్పుకొచ్చారు. కానీ ఆ పాట ఏంటి అనేది తెలియజేయలేదు. కాగా రిలీజ్ చేసిన సాంగ్స్ అయితే మ్యూజిక్ లవర్స్ ని ఆకట్టుకుంటున్నాయి.

